DYNAMIC EDITION
వాయిస్ టుడే
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
పేజీలు 2
గురువారం, నవంబరు 2, 2023
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## హైదరాబాద్‌లో మరోసారి కలకలం రేపుతున్న ఐటీ దాడులు

హైదరాబాద్ నవంబర్ 2 (వాయిస్ టుడే): హైదరాబాద్‌లో మరోసారి ఐటీ దాడులు కొనసాగుతున్నాయి. బడంగ్‌పేట మేయర్ చిగురింత పారిజాత నరసింహారెడ్డి, మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కే లక్ష్మారెడ్డి సహా పులవురు ఆ పార్టీకి చెందిన నేతల ఇండ్లలో ఆదాయపు పన్నుశాఖ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. బాలాపూర్‌లోని పారిజాత నివాసంలో గురువారం ఉదయం 5 గంటల నుంచి అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆమె మహేశ్వరం ఎమ్మెల్యే టికెట్ ఆశించిన విషయం తెలసిందే. ఎమ్మెల్యే టికెట్ కోసం పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి కోట్లలో డబ్బులు ముట్టజెప్పానంటూ ప్రకటించిన సంగతి విధితమే.కాగా, మహేశ్వరం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన కేఎల్ఆర్ నివాసంపై కూడా ఐటీ అధికారులు దాడులు చేస్తున్నారు.





# 35 మందితో మూడో జాబితాను ప్రకటించిన బీజేపీ పార్టీ

హైదరాబాద్: బీజేపీ గురువారం విడుదల చేసిన మూడో జాబితాను చూసి ఆ పార్టీ శ్రేణులే నిరుత్సాహానికి గురయ్యాయి. ముందుండి నడిపించాల్సిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేరే లేకపోవడంతో బరినుంచి కిషన్ రెడ్డి పరారీ అయ్యాడా అని పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. కాగా, అంబర్‌పేట నియోజకవర్గం నుంచి కృష్ణ యాదవ్ బరిలో ఉన్నారు. తెలంగాణ ఎన్నికలకు సంబంధించి బీజేపీ మూడో జాబితాను ప్రకటించింది. మొత్తం 35 మందితో మూడో లిస్ట్‌ను బీజేపీ హై కమాండ్ విడుదల చేసింది. ఈ జాబితాలో ఎస్సీ 5, ఎస్టీ 3 మందికి చోటు కల్పించారు. ఇక ఇప్పటికే రెండు జాబితాలల్లో మొత్తం 53 మందిని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక మూడో జాబితాలో అందోల్ నుంచి బాబుమోహన్, బాన్సువాడ నుంచి యెండల లక్ష్మీనారాయణ, ఉప్పల్ నుంచి ఎన్‌వీఎస్ ప్రభాకర్‌కు చోటు దక్కింది.

### ఎమ్మెల్యే అభ్యర్థుల మూడో జాబితా

| | |
|---|---|
| మంచిర్యాల్ | వేరబెల్లి రఘునాథ్ |
| ఆసిఫాబాద్ (ఎస్టీ) | అజ్మీరా ఆత్మారామ్ నాయక్ |
| బోధన్ | వడ్డి మోహన్ రెడ్డి |
| బాన్సువాడ | ఎండల లక్ష్మీనారాయణ |
| నిజామాబాద్ రూరల్ | దినేష్ కులాచారి |
| మంథని | చందుపట్ల సునీల్ రెడ్డి |
| మెదక్ | పనిజా విజయ్ కుమార్ |
| నారాయణఖేడ్ | జెనవాడే సంగప్ప |
| ఆందోల్ (ఎస్సీ) | పల్లి బాబు మోహన్ |
| జహీరాబాద్ (ఎస్సీ) | రామచంద్ర రాజ నరసింహ |
| ఉప్పల్ | NVSS ప్రభాకర్ |
| ఎల్‌బి నగర్ | సామ రంగ రెడ్డి |
| రాజేంద్రనగర్ | తోకల శ్రీనివాస్ రెడ్డి |
| చేవెళ్ల (ఎస్సీ) | కెఎస్ రత్నం |
| పరిగి | బూనేటి మారుతీ కిరణ్ |
| ముషీరాబాద్ | పూస రాజు |
| మలక్ పేట | సంరెడ్డి సురేందర్ రెడ్డి |
| అంబర్‌పేట్ | కృష్ణ యాదవ్ |
| జూబ్లీహిల్స్ | లంకల దీపక్ రెడ్డి |
| సనత్‌నగర్ | మర్రి శశిధర్ రెడ్డి |
| సికింద్రాబాద్ | మేకల సారంగపాణి |
| నారాయణపేట | కె రతంగ్ పాండు రెడ్డి |
| జడ్చర్ల | చిత్తరంజన్ దాస్ |
| మక్తల్ | జలంధర్ రెడ్డి |
| వనపర్తి | అశ్వథామ రెడ్డి |
| అచ్చంపేట (ఎస్సీ) | దేవుని సతీష్ మాదిగ |
| షాద్‌నగర్ | అందె బాబాయాహా |
| దేవరకొండ (ఎస్టీ) | కేతావత్ లాలూ నాయక్ |
| హుజూర్‌నగర్ | చల్లా శ్రీలతారెడ్డి |
| నల్గొండ | మాదగాని శ్రీనివాస్ గౌడ్ |
| ఆలేరు | పడాల శ్రీనివాస్ |
| పరకాల | డా. పి కాళీ ప్రసాదరావు |
| పినపాక (ఎస్టీ) | పొడియం బాలరాజు |
| పాలేరు | నున్న రవికుమార |
| సత్తుపల్లి (ఎస్సీ) | రామలింగేశ్వర్ రావు |



## కేసీఆర్‌ను మేడిగడ్డే బలి తీసుకుంటుంది

### టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

కరీంనగర్, నవంబర్ 2, (వాయిస్ టుడే): మేడిగడ్డ సగం ప్రాజెక్టు కూల్చాల్సిన పరిస్థితి వచ్చిందని.. కోట్లాది రూపాయల అవినీతితో కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ బలితీసుకుంటే. ఇప్పుడు ఆ ప్రాజెక్టే కేసీఆర్‌ను బలి తీసుకుంటున్నదని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. గుడినీ, గుడిలో లింగాన్నీ దిగమింగిన కేసీఆర్‌ను తెలంగాణ సమాజం శిక్షించాలన్నారు. కేసీఆర్ పాపం పండింది... కేసీఆర్ అవినీతి కుండ పగిలింది.. మేడిగడ్డ కుంగింది.. లక్ష కోట్ల ప్రజాధనం గోదావరిలో పోసిన పన్నీరైంది.. అని వ్యాఖ్యానించారు. మూడు రోజుల పర్యటన ముగించుకుని ఢిల్లీ వెళ్తున్న రాహుల్‌గాంధీకి శంషాబాద్ విమానాశ్రయంలో వీడ్కోలు పలికిన అనంతరం మీడియాతో రేవంత్‌రెడ్డి మాట్లాడారు.బీఆర్ఎస్ ఎంత అవినీతికి పాల్పడినా బీజేపీ కాపాడుతున్నదన్నారు. ఈ రెండు పార్టీల అవినీతికి కాళేశ్వరం ప్రాజెక్టు, దాని పరిధిలోని బ్యారేజీలు బలవుతున్నాయన్నారు. కేసీఆర్ అంటే ఇంతకాలం ప్రజలు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అని చెప్పుకున్నారని, ఇప్పుడు కాళేశ్వరం కరప్షన్ రావు అని సంబోధించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. నాసిరకం పనులతో లక్ష కోట్ల ప్రజాధనం వృథా అయిందన్నారు. సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లనే మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోయాయన్నారు. 25వ పిల్లర్ నుంచి 1వ పిల్లర్ వరకు పూర్తిగా కుంగిపోయిందని తెలిపారు. పిల్లర్స్ రెండున్నర ఫీట్లు కుంగిపోయిందని అధికారులే స్వయంగా చెబుతున్నారన్నారు. మేడిగడ్డ సగం ప్రాజెక్టు కూల్చాల్సిన పరిస్థితి ఏర్పడిందని.. మిగతా సగం ప్రాజెక్టు పరిస్థితి కూడా సాంకేతిక నిపుణులు పరిశీలిస్తే తప్ప ఏంటనేది తెలుస్తుందన్నారు.



## తెలంగాణ ప్రజలకు కాపలదారుగా ఉంటా..

### అందుకే ఆలోచించి ఓటేయండి: సీఎం కేసీఆర్

నిర్మల్ (వాయిస్ టుడే): తెలంగాణ ప్రజలకు కాపలదారుగా ఉంటా .. అందుకే ఆలోచించి ఓటేయండి అని సీఎం కేసీఆర్ ఓటర్లను పార్ధించారు.ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే పార్టీ గెలవాలి.. అప్పుడే ప్రజల కోరికలు తీరుతాయి.. అందుకే ఆలోచించి ఓటేయాలి అని సీఎం కేసీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. నిర్మల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.తెలంగాణ వచ్చిన తర్వాత మూడోసారి రాష్ట్ర శాసనసభకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఎలక్షన్లు వస్తాయి పోతాయి.. ఎన్నికలు అన్నప్పుడు అన్ని పార్టీల అభ్యర్థులు పోటీ చేస్తారు. అందర్నీ ఒకటే ప్రార్థిస్తున్నాను. 75 ఏండ్ల స్వతంత్ర దేశంలో ఇప్పటికి ప్రజాస్వామ్య పరిణితి రాలేదు. ఏ దేశాల్లో అయితే అది వచ్చిందో ఆ దేశాలు ముందుకు దూసుకుపోతున్నాయి. ఎన్నో రెట్లు ముందు ఉన్నాయని కేసీఆర్ తెలిపారు.నేను చెప్పే మాటలను గ్రామాల్లో, బస్తీల్లో చర్చ పెట్టాలని కేసీఆర్ సూచించారు. కారణం ఏందంటే.. ఎలక్షన్లు వచ్చాయి. రెండో మూడో నాలుగో పార్టీలు పోటీ చేస్తాయి. ఇంద్రకరణ్ రెడ్డి లాగా ఇతర పార్టీల నుంచి కూడా ఎవరో ఒకరు పోటీలో ఉంటారు. 30న ఓట్లు వేస్తారు. 3న లెక్క తీస్తారు. ఎవరో ఒకరు గెలుస్తరు. ప్రజాస్వామ్య దేశంలో పార్లమెంటరీ డెమోక్రసీలో ప్రజలకు ఒక వజ్రాయుధం ఓటు. మీ ఓటు మీ తలరాతను లిఖిస్తది వచ్చే ఐదేండ్లు. పార్టీల అభ్యర్థులు మంచి చెడు తెలుసుకోవాలి. అభ్యర్థులు గెవడంతో ప్రభుత్వం ఏర్పడతుంది. ఏ ప్రభుత్వం ఏర్పడితే లాభమేనేది చర్చ జరగాలి. ప్రతి పార్టీ చరిత్ర చూడాలి. ఆయా పార్టీల హాయాంలో ఏం జరిగిందో ఆలోచించాలి. ఎన్నికలు రాగానే ఆగమాగం కావొద్దు.. పార్టీ వైఖరి తెలుసుకోవాలి. ఏ పార్టీ ప్రజల గురించి ఆలోచిస్తది.. నడవడి ఎట్ల ఉన్నది అనేది గమనించాలి. అప్పుడు ఎన్నికల్లో ప్రజలు గెలుస్తరు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే పార్టీ గెలుస్తే మీ కోరికలు నెరవేరుతాయి అని కేసీఆర్ పేర్కొన్నారు.



## గ్యాస్ సిలిండర్ 500కే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

### రాహుల్ గాంధీ

భూపాలపల్లి (వాయిస్ టుడే): ఈ ఎన్నికలు దొరల తెలంగాణ కు ప్రజల తెలంగాణకు మధ్య జరుగుతున్నాయని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అన్నారు. గురువారం నాడు అంబటిపల్లిలో జరిగిన మహిళా సదస్సులో అయన మాట్లాడారు. లక్ష కోట్ల తెలంగాణ సంపద దోపిడీకి గురైంది. కాళేశ్వరం ప్రాజెక్టు కేసీఆర్ కు, ఆయన కుటుంబానికి ఏటీఎంగా మారింది. రాష్ట్ర సంపదను దోచుకుని తెలంగాణలో ప్రతీ కుటుంబంపై అప్పు భారాన్ని మోపారు. కేసీఆర్ దోచుకున్న సొమ్మును తిరిగి ప్రజలకు చెందేలా చూస్తామని అన్నారు. అందుకే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతీ మహిళకు నెలకు రూ.2500 అందించనున్నాం. మోదీ, కేసీఆర్ పాలనలో సిలిండర్ ధర రూ.12 వందలకు చేరిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రూ.500లకే గ్యాస్ సిలిండర్ అందిస్తాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం. ఎన్నికల్లో బీజేపీ, బీఆరెస్, ఎంఐఎం కలిసి పనిచేస్తున్నాయి. అందుకే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని అయన అన్నారు.

## అన్ని రంగాల్లో తెలంగాణ దేశానికి మోడల్‌గా మారింది

### మంత్రి హరీష్‌రావు

మల్కాజ్ గిరి (వాయిస్ టుడే): మల్కాజ్ గిరి ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. ఇక్కడ ఎన్నికలు మంచి మనసున్న మనిషి, మాటలు, ముతాల మనిషి మధ్య పోటీ జరగనుంది. మైనంపల్లి స్వార్థం కోసం పార్టీ మారాడు. మెదక్, మల్కాజగిరి రెండు చోట్ల ఓడటం ఖాయం. కేసీఆర్ టికెట్లు ఇస్తే మంచోడు, లేకుంటే చెడ్డోడా. మర్రి రాజశేఖర్ రెడ్డి ఎంపిగా ఓడినా ప్రజాసేవ మరచిపోలేదు. 9 ఏళ్ల తెలంగాణలో కరువు లేదు కర్ఫ్యూ లేదు. సీఎం ప్రతి ఇంటికి నీళ్ళు ఇస్తున్నడు. ఇన్వర్టర్ లేదు, కన్వర్టర్ లేదు. కేసీఆర్ ఓట్ల కోసం చెప్పలేదు. ప్రతి పేదింటి ఆడ బిడ్డ పెళ్లికి కళ్యాణ లక్ష్మి ద్వారా లక్ష రూపాయలు ఇచ్చారు. కర్ణాటకలో కరెంట్ కోతలు, రైతులు ఇబ్బంది పడుతున్నారు. కెసిఆర్ చేతిలో తెలంగాణ ఉంటే ప్రశాంతంగా ఉంటుంది. అన్ని రంగాల్లో తెలంగాణ దేశానికి మోడల్ గా మారింది. నాడు బెంగాల్ ఆచరిస్తే దేశం అనుసరించేది. నేడు తెలంగాణ మోడల్ అయ్యింది. రాహుల్ గాంధీ ఎవరో ఇచ్చిన స్క్రిప్ట్ చదివి



పోతున్నాడు. తెలంగాణలో అమలవుతున్న పథకాలు దేశంలో ఎక్కడ అయినా ఉన్నాయా అని అడిగారు.

కాంగ్రెస్ పాలనలో నేను రాను బిడ్డో సర్కారు దవాఖాన అంటే, నేడు పోదాం పద సర్కారు దవాఖాన అని మల్కాజ్ గిరి ప్రజలకు సీఎం, 1000 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి కట్టిస్తున్నరు. అందులోనే 250 పడకల మాతా శిశు సంరక్షణ ఆసుపత్రి ఉంటుంది. అల్వాల్ లో కార్పొరేట్ వైద్య సేవలు అందనున్నాయి. కెసిఆర్ ప్రేమ గుణం ఉంది.

వాయిస్ టుడే
హైదరాబాద్
గురువారం, 2 నవంబరు, 2023

# రాజశ్యామల యాగంలో రెండో రోజు...

ఎర్రవల్లి (వాయిస్ టుడే): ఎర్రవల్లిలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం వేదికగా చేపట్టిన రాజశ్యామలా సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగం రెండో రోజూ కొనసాగుతోంది. యాగంలో ఈరోజు ప్రధానంగా రాజశ్యామల యంత్ర పూజ నిర్వహిస్తారు. కేసీఆర్ దంపతులు స్వయంగా ఈ పూజలో పాల్గొంటారు. విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములతో పాటు రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ యాగ క్రతువును పర్యవేక్షిస్తున్నారు. యాగశాలలో ఈరోజు రాజశ్యామల అమ్మవారు శివకామ సుందరీ దేవి అవతారంలో దర్శనమిస్తున్నారు. యాగంలో మొత్తం మూడు లక్షలకు మించి రాజశ్యామల మూల మంత్రాలను హవనం చేస్తారు. అలాగే 11 సార్లు శూలినీ దుర్గ కవచ పారాయణ ఉంటుంది. సర్వ లోక సంరక్షణార్థం ఇంద్ర సూక్త హోమం, నవగ్రహ సూక్త హోమం నిర్వహిస్తారు. షడావరణ సహిత మూల మంత్రాలతో సుబ్రహ్మణ్య కవచ యాగం కూడా నిర్వహిస్తారు



## జై బీజేపీ అంటున్న భోధ్ ఎమ్మెల్యే



అదిలాబాద్, నవంబర్ 2, (వాయిస్ టుడే): బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యే బీజేపీ గూటి చేరిపోయారు. మొన్నటి వరకు జై బీఆర్ఎస్ అని నినదించిన ఆ ఎమ్మెల్యే సిట్టింగ్ సీటు దక్కకపోవడంతో, కారు దిగి కాంగ్రెస్ గూటికి చేరేందుకు విశ్వ ప్రయత్నాలు చేశారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో మంతనాలు జరిపి హస్తం గూటికి చేరేందుకు సిద్దమయ్యారు. కానీ అంతలోనే కాంగ్రెస్ అధిష్టానం సైతం సీటు ఇవ్వలేమంటూ ఖరాఖండిగా తేల్చి చెప్పడంతో రెంటికి చెడ్డ రేవడిగా మారిపోయారు. కారు కాదు, కాంగ్రెస్ కాదు. ఎన్నికల్లో తన బలం ఏంటో చూపాలంటే ఏదో ఒక పార్టీలో ఉండాల్సిందే అని ఫిక్స్ అయి కమలం గూటిలో చేరిపోయారు. కానీ అప్పటికే ఆ నియోజక వర్గ బీజేపీ టికెట్ కూడా ఖరారు కావడంతో తప్పని పరిస్థితుల్లో ఆగమేఘాల మీద కాషాయ జెండా కప్పుకున్నారు. ఇంతకీ ఆ ఎమ్మెల్యే కమలం బాట పట్టడం వెనుక కారణాలేంటి..? ఎంపీ సీటు ఖాయం కావడంతోనే కారు దిగి కాషాయం తీర్థం పుచ్చుకున్నారా..?ఆదిలాబాద్ జిల్లా ఎస్టీ రిజర్వ్ నియోజక వర్గం బోథ్ లో రాజీనామాల పర్వంతోరాజకీయం రసవత్తరంగా మారుతోంది. ఇప్పటికే బీఆర్ఎస్ సిట్టింగ్ సీటు దక్కకపోవడంతో ఆ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, అక్టోబర్ 19న ఆ పార్టీకి రాజీనామా చేశారు. తాజాగా ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేసి బీజీపీగూటికి చేరిపోయారు.

## 3వ తేదీ తర్వాత తిరిగి మా ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది

హైదరాబాద్ (వాయిస్ టుడే): పార్క్‌హయత్‌లో సీఎంఎస్టీఈఐ గిరిజన వ్యవస్థాపకుల సక్సెస్ మీట్‌కు మంత్రులు కేటీఆర్, సత్యవతి రాథోడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 3వ తేదీ తర్వాత తిరిగి మా ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. దేవుడు మనిషిని పుట్టించాడని.. మనిషి కులాన్ని పుట్టించాడన్నారు. ప్రతి మనిషికి సమానమైన తెలివితేటలు ఉంటాయని బలంగా నమ్ముతానని కేటీఆర్ పేర్కొన్నారు. టాలెంట్ అనేది ఏ ఒక్కరి సొత్తూ కాదన్నారు. సరైన సమయంలో అందుబాటులో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. సీఎంఎస్టీఈ ప్రోగ్రాం ద్వారా విజయం సాధించిన 500 మంది గిరిజన సోదరులు ఇతరులకు స్ఫూర్తినిచ్చేలా పనిచేయాలన్నారు. గిరిజన సోదరుల కోసం ప్రత్యేకంగా పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు కృషి చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.





## 412 కోట్లు దాటేసిన సీజ్

హైదరాబాద్, నవంబర్ 2, (వాయిస్ టుడే): తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా భారీగా డబ్బు, బంగారం, మద్యాన్ని పోలీసు అధికారులు గత కొన్ని రోజులుగా స్వాధీనం చేసుకుంటున్నారు. అయితే రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుంచి వరకు నగదు, బంగారం, మద్యం ఇతర వస్తువులు స్వాధీనం ఏకంగా రూ.412 కోట్ల మార్క్ దాటిందని అధికారులు వెల్లడించారు.తెలంగాణలో ఒక్క రోజే రూ.16 కోట్ల విలువైన నగదు, బంగారం, మద్యాన్ని ఎన్ఫోర్స్మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నట్టు అధికారులు ప్రకటించారు. ఎన్నికల కోడ్ మొదలైన అక్టోబర్ 9 నుంచి అక్టోబర్ 31 వరకు కేవలం 21 రోజుల్లో దాదాపు రూ.412 కోట్ల విలువైన నగదు, బంగారం, మద్యం ఇతర వస్తువులను పోలీసులు, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు జప్తు చేశారు. ఇంత తక్కువ వ్యవధిలో ఇన్ని కోట్ల డబ్బును పోలీసులు స్వాధీనం చేసుకోవడం దేశంలో ఇదే మొదటిసారి అని అధికారులు చెబుతున్నారు.2018 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం పట్టుబడ్డ నగదు, బంగారం, మద్యం అన్నీ కలిపి కేవలం రూ.103 కోట్లు మాత్రమే. అయితే ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేయడంతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వచ్చింది. అప్పటి నుంచి ఎన్ఫోర్స్మెంట్ అధికారులు తనిఖీలు ప్రారంభించారు. ఆశ్చర్యకరంగా తనిఖీలు ప్రారంభించిన రోజే రూ.5.3 కోట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. చీఫ్ ఎలెక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం వెల్లడించిన డేటా ప్రకారం అక్టోబర్ 30 ఉదయం 10 గంటల నుంచి అక్టోబర్ 31 ఉదయం 10 గంటల వరకు రూ.2.76 కోట్లు విలువ చేసే లోహాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఇప్పటి వరకు రూ.39 కోట్ల విలువ చేసే సెల్ ఫోన్లు, లాప్ టాప్ లు, కుక్కర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు.



## కళ్ల ముందే ఎదిగాననని కుట్రలు చేస్తాండ్లు

### కాంగ్రెస్సోళ్ల అబద్దాలు నమ్మి ఆగం కావద్దు

### కార్నర్ మీటింగ్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్తి పుట్ట మధూకర్

మంథని (వాయిస్ టుడే): సామాన్య కుటుంబంలో పుట్టిన తాను కళ్ల ముందే ఇంత స్థాయికి ఎదిగానని కాంగ్రెస్సోళ్లు కుట్రలు చేస్తున్నారని బీఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ ఆవేదన వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బాగంగా గురువారం మంథని మున్సిపల్ పరిధిలోని ఎరుకలగూడెం, చైతన్యపురి కాలనీ,పద్మశాలివీధి,కూచిరాజ్‌పల్లి, గంగాపురి, లైన్‌గడ్డలలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లలో మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజతో కలిసి మాట్లాడారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకుల అబద్దాలు నమ్మి మోసపోయారని,మళ్లీ ఎన్నికలు వచ్చాయనినోట్ల సంచులతో వచ్చి తనపై అపవాదులు వేస్తున్నారని, వాళ్ల మాటలు నమ్మి ఆగం కావద్దని ఆయన అన్నారు. తనను చిన్న తనం నుంచి చూస్తున్నారని, తాను ఎలాంటి వాడినో అందరికి తెలుసునన్నారు. చిన్న తనంలోనే తల్లిని కోల్పోయి మీ కళ్ల ముందే పెరిగానని, తల్లిని చూడకపోయినా తన తల్లి చేసిన సేవలను మీరంతా చెప్పితే ఆమె పేరున సేవలు అందిస్తున్నారని అన్నారు. ఆ సేవలకు ప్రతఫలం మీకే చెందుతుందని ఆయన అన్నారు. తల్లిదండ్రుల చేతిలో పెరగకపోయినా మీరంతా మా కుటుంబసభ్యులుగా బావించి ముందుకు అడుగులు వేస్తున్నానని ఆయన అన్నారు. అనేక ఏండ్ల కాంగ్రెస్ పరిపాలనల ఇబ్బందులు పడుతున్నారని, వాళ్ల పాలన నుంచి విముక్తి కల్పించాలనే తపన పడుతున్నానే కానీ తాను ఎలాంటి తప్పులు చేయలేదన్నారు.

## కేరళ సీఎంకు బెదిరింపులు..

## చంపేస్తానంటూ ఫోన్ చేసిన 12 ఏళ్ల బాలుడు



కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు బెదిరింపు కాల్ వచ్చింది. సీఎంను చంపేస్తామంటూ కేరళ పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఓ వ్యక్తి ఫోన్ చేశాడు. బుధవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో ఈ ఫోన్ కాల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన పోలీసు శాఖ వెంటనే విచారణ చేపట్టింది. పోలీసులు చేపట్టిన ప్రాథమిక విచారణలో ఆ ఫోన్ చేసింది ఓ మైనర్ బాలుడని వెల్లడైంది. ఎర్నాకులంకు చెందిన 7వ తరగతి చదువుతున్న 12 ఏళ్ల బాలుడు హత్య బెదిరింపులకు పాల్పడినట్లు తెలిసింది. అయితే, అనుకోకుండా కంట్రోల్ రూమ్‌కు ఫోన్‌కాల్ వెళ్లినట్లు బాలుడి తల్లిదండ్రులు పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులు లోతైన దర్యాప్తు చేపడుతున్నారు.

## గులాబీ గూటికి పాల్వాయి స్రవంతి



నల్గోండ, నవంబర్ 2, (వాయిస్ టుడే): మునుగోడు నుంచి టికెట్ దక్కకపోవడంతో తీవ్రమైన అసంతృప్తిలో ఉన్న కాంగ్రెస్ నేత పాల్వాయి స్రవంతి పార్టీ మారుతున్నట్లుగా ప్రచారం జరిగింది. ఆమె బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లుగా పుకార్లు వచ్చాయి. మునుగోడు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పాల్వాయి స్రవంతి రెడ్డి పోటీ చేసిన సంగతి తెలిసిందే. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి రావడంతో ఈ ఎన్నికల్లో స్రవంతికి టికెట్ కేటాయించలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీ తనను మోసం చేసిందని ఆలోచనలో ఉన్నారని.. త్వరలో బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లుగా ప్రచారం జరుగుతోంది.తాను బీఆర్ఎస్ పార్టీలో చేరడం లేదని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని పాల్వాయి స్రవంతి స్పష్టం చేశారు. గత ఉప ఎన్నిక సమయంలో కూడా ఇలాంటి వార్తలు ప్రచారం అయ్యాయని గుర్తు చేశారు. తాను మునుగోడు నియోజకవర్గంలోని చండూరు, మునుగోడు మండలాల్లో పర్యటించి పార్టీ కార్యకర్తల్ని కలిసి వారి అభిప్రాయాలు సేకరిస్తున్నానని చెప్పారు. తదుపరి కార్యాచరణ కోసం నిర్ణయం తీసుకుంటున్న వేళ ఇలాంటి వార్తలు రావడం తీవ్రంగా పరిగణిస్తున్నట్లుగా పాల్వాయి స్రవంతి ఓ వీడియో విడుదల చేశారు.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో మునుగోడులో కాంగ్రెస్ పార్టీ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, పాల్వాయి స్రవంతి కీలక నేతలుగా ఉన్నారు. రాష్ట్ర నాయకత్వం 2018 ఎన్నికల్లో రాజగోపాల్ రెడ్డికే టికెట్ ఇచ్చింది. తనకు టికెట్ ఇవ్వకపోయినప్పటికీ పాల్వాయి స్రవంతి కోమటిరెడ్డి రాజగోపాల్ గెలుపు కోసమే పని చేశారు. 15 నెలల క్రితం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీపై అసంతృప్తితో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బీజేపీలో చేరారు.

## సీఎం అభ్యర్ధి ఎవరు..

కరీంనగర్, నవంబర్ 2, (వాయిస్ టుడే): అమిత్‌షా బీసీ సిఎం ప్రకటనతో తెలంగాణ బీజేపీలో సిఎం అభ్యర్థి ఎవరనే కొత్త చర్చ మొదలైంది. బీజేపీ గెలిస్తే బండి సిఎం అవుతాడా....ఈటల అవుతారా అనే చర్చ మొదలైంది. సూర్యాపేటలో జరిగిన బహిరంగసభలో అమిత్ షా చేసిన ప్రకటనతో తాజాగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కొత్త చర్చ ప్రారంభమైంది.బీసీలకు పెద్దపీట వేస్తు అభ్యర్థిత్వాలు ప్రకటిస్తున్న నేపథ్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన బండి సంజయ్,ఈటెల రాజేందర్ పేర్లు ముఖ్యమంత్రులనే చర్చ మొదలైంది.రాష్ట్రంలో అధికారంలోకి వస్తే బీసీలకే సీఎం పదవిని ఇస్తామని చెప్పిన కేంద్ర హోం శాఖమంత్రి,బీజేపే అగ్రనేత అమిత్ షా చేసిన ప్రకటన.. బీజేపీ బీసీ వర్గాల్లో కొత్త చర్చకు దారితీసింది..ఈ ప్రకటన నేపథ్యంలో ఉమ్మడి జిల్లాకు చెందిన బీజేపీ ముఖ్యనేతలైన ఈటల రాజేందర్,బండి సంజయ్ లకు రాష్ట్రంలో జరిగే ఎన్నికల ప్రచారాల్లో పెద్దపీట వేయడం ఇందుకు బలం చేకూరుతోంది.తెలంగాణా రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అన్ని పార్టీలు తమ దూకుడు పెంచుతున్నాయి.ముఖ్యమంత్రి కేసీఆర్ రోజుకు రెండు మూడు సభలకు హజరు కావడం.. కాంగ్రెస్ పార్టీ అధినాయకులు రాహుల్ గాంధీ,మల్లిఖార్జున్ ఖర్గే, పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డిలు ఇప్పటికే చాలాచోట్ల సభల్లో పాల్గొనడంతో ఇతర పార్టీల దూకుడుకు ధీటుగా బీజేపీ పార్టీ దూకుడు పెంచుతోంది.ఇందులో భాగంగా బీజేపీ జాతీయ ప్రదాన కార్యదర్శి,కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ సేవలను పూర్తి స్థాయి వినియోగించుకోవడానికి బీజేపీ పార్టీ ఆయనకు స్టార్ క్యాంపెయినర్ హోదాలో ప్రత్యేక




హెలికాప్టర్ కేటాయించింది. రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేసి ప్రతిచోట సమస్యలు తెలుసుకున్న నాయకుడికి హెలికాప్టర్ కేటాయించడం ద్వారా రోజుకు రెండు మూడు నియోజకవర్గాల్లో పర్యటించడానికి అనుకూలంగా ఉంటుందని అధిష్టానం భావిస్తోంది.దీంతో బండి సంజయ్ కి ఉన్న ప్రజాదరణను పూర్తి స్థాయి వినియోగించుకున్నట్టు ఉంటుందని ప్రణాళిక రచించినట్లు అర్థమవుతోంది...అయితే బండికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో కాబోయే సీఎం బండి సంజయ్ అంటు ప్రతిచోట కార్యకర్తలు నినాదాలు చేయడంతో అమిత్ షా మాటలకు బలం చేకూరినట్టు అవుతోంది.తెలంగాణా సాధనలో తనకంటూ ప్రత్యేకతను చాటుకున్న ఈటల అనూహ్య పరిణామాల మధ్య బీఆర్ఎస్ ను వీడి బీజేపీలో చేరడంతో పాటు కేసీఆర్ వ్యూహలను పసిగట్టి ... ఆయన దూకుడును తగ్గించే నాయకుడని, ఈటలకు బీజేపీ పార్టీలో చేరినరోజునుండి ప్రాధాన్యత ఇస్తున్నారు.ఏ నియోజకవర్గంలో ఎవరు గెలుస్తారు, ఎవరెవరికి సీట్లు ఇస్తే బీజేపీకి మెజార్టీ వస్తుందనే అంచనాలన్ని ఈటెల వ్యూహమనే చెప్పవచ్చు. సీట్ల కేటాయింపు నుండి మొదలుకుని ఇతర పార్టీలనుండి వచ్చే నాయకులను చేర్చుకోవడం దాకా పూర్తి స్థాయి భాధ్యతలను ఈటలకు అప్పగించారు.భారతీయ జనతా పార్టీ తొలి ఎన్నికల సభ ఈటల స్వంత నియోజకవర్గమైన హుజురాబాద్ ప్రాంతంలో ఏర్పాటు చేయడం, ముఖ్యమంత్రి కేసీఆర్ పై గజ్వేల్ లో పోటీచేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం,ప్రధానమంత్రి నరేంద్రమోడీ,అమిత్ షా,రాజ్ నాథ్ సింగ్ లాంటి అధినాయకులు నేరుగా ఈటలతో మాట్లాడుతుండడం, ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఈటెల బరిలో ఉంటాడని బీజేపీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.ఇటీవల హుజురాబాద్ నియోజకవర్గంలో పర్యటించిన ఈటెల ప్రసంగంలో,తాను ఒక్కడిని గెలిస్తే సీఎం ను కానని,తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో బీజేపీ గెలిచినప్పుడు మాత్రమే తాను సీఎంను అవుతానన్న వీడియో బీజేపీ నాయకుల వాట్సప్ ల్లో చక్కెర్లు కొడుతోంది...బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేస్తే ముఖ్యమంత్రి గా కేసీఆర్ అవుతారని,కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేస్తే పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని,బీజేపీ పార్టీకి ఓటు వేస్తే బీసీ నాయకుడు ముఖ్యమంత్రి అవుతారని చెప్పిన అమిత్ షా మాటలు బీసీ వర్గాల్లో కొత్త చర్చకు దారితీసింది. అగ్రవర్ణాల ఆధిపత్యానికి ముగింపు పలుకుదామనే నినాదంతో ముందుకు వస్తున్న బీజేపీ నాయకుల వ్యూహం ఎంతవరకు ఫలిస్తుందో వేచి చూడాల్సిందే.